అత్యుత్తమ బోధనలో జాహ్నవి

- విద్యార్థుల ఉజ్వల భవితకు జాహ్నవి డిగ్రీ, పీజీ కాలేజీలు మార్గం
- నగర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న విద్యాసంస్థలు

కాలేజీలో గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు

సైన్స్ ల్యాబ్ ప్రయోగాలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

హిమాయత్‌నగర్, జూన్ 30: జంట నగరాల్లో అత్యుత్తమ బోధనను అందిస్తూ విద్యార్థుల ఉజ్వల భవితకు జాహ్నవి విద్యాసంస్థలు బాసటగా నిలుస్తున్నాయి. విద్యార్థులు జీవితంలో ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకోవాల్సింది కళాశాల దశలోనే. జాహ్నవిలో ఉన్న ఇంటర్, డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు, విలువలతో విద్యను అందిస్తూ మంచి ఫలితాలు సాధిస్తోంది. నారాయణగూడలో 1997లో ప్రారంభమైన జాహ్నవి 26 ఏండ్ల సుదీర్ఘ కాలంలో విద్యార్థుల లక్ష్యాలపై మార్గనిర్దేశం చేస్తూ అంతర్ ప్రతిభా పాటవాలను వెలికితీస్తూ ఎంతో మందిని ఉన్నతస్థాయిల్లో నిలబెడుతున్నది. అపారమైన నేర్పు, ఓర్పు, కల్గిన అధ్యాపకులతో విద్యార్థుల మేధోశక్తిని వెలికితీసి సృజనకు పదును పెట్టేందుకు కృషి చేస్తున్నారు.

కోర్సుల వివరాలు...

ఇంటర్‌లో (ఎంపీసీ, బైపీసీలో ఐఐటీ, జేఈఈ, నీట్, ఈఏపీసెట్),(ఎంఇసీ, సీఇసీలో సీఏ, సీఎంఎస్, సీఎస్) డిగ్రీలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బిజినెస్-ఎనాలిటిక్స్, జనరల్, హానర్స్, ట్యాక్సిషన్, బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో క్లినికల్, అప్లైడ్, ఫుడ్ న్యూట్రిషన్, జెనెటిక్స్, బయోటెక్నాలజీ, మైక్రో బయోలజీ, బయోకెమిస్ట్రీ, బోటనీ, జూవాలజీ, కెమిస్ట్రీ, బీఎస్సీ ఫిజికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, డెటాసైన్స్, స్టాటిస్టిక్, మ్యాథ్స్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, బీఎస్సీ అగ్రికల్చర్, బీఎస్సీ ఫార్మా సేల్స్, బీఎస్సీ క్వాలిటీ కంట్రోల్, బీఎస్సీ హానర్స్ ఇన్ కంప్యూటర్ సైన్స్, బీబీఏ హెల్త్ మేనేజ్మెంట్, రిటైల్ ఆపరేషన్స్, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, ఫుడ్, బెవరేజ్ సర్వీస్, హాస్పిటాలిటీ మేనేజ్ మెంట్ ఫెసిలిటి సర్వీసెస్, వసతి ఆపరేషన్స్, రెస్టారెంట్ ఆపరేషన్స్, బీబీఏ ఈ-కామర్స్, బీఏ సైకాలజీ, జియోగ్రఫీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, బీసీఏ, బీబీఏ బిజినెస్ ఎనాలిటిక్స్, పీజీ కోర్సులో ఎంఎస్సీ డెటాసైన్స్, బయోకెమిస్ట్రీ, న్యూట్రిషన్, డైటెటిక్స్, బయోటెక్నాలజీ, మైక్రోబయోలజీ, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, అప్లైడ్ న్యూట్రిషన్, కంప్యూటర్ సైన్స్‌లో, ఫిజిక్స్, బోటనీ, జూవాలజీ, కెమిస్ట్రీ, అప్లైడ్ స్టాటిస్టిక్స్, ఎంఏ సైకాలజీ, ఇంగ్లిష్, ఎంకామ్, హోటల్ మేనేజ్‌మెంట్ బీహెచ్ఎం, సిటి అండ్ బీసీటీ, డిప్లామా అండ్ పీజీ డిప్లామా కోర్సులున్నాయి.

కళాశాల బ్రాంచ్‌లు...

జంటనగరాల్లో, మేడ్చల్ జిల్లాలో జాహ్నవి బ్రాంచ్‌లు ఉన్నాయి. జూనియర్, డిగ్రీ, పీజీ, ఉమెన్స్ డిగ్రీ కళాశాలలు (నారాయణగూడ), డిగ్రీ, పీజీ, (బోడుప్పల్), జూనియర్, డిగ్రీ, పీజీ (సికింద్రాబాద్), డిగ్రీ, పీజీ బ్లాక్(నల్లకుంట), విద్యానగర్ హోటల్ మేనేజ్‌మెంట్ (కవాడిగూడ)లో ఉన్నాయి.

ఉద్యోగ అవకాశాలు...

జాహ్నవిలో విద్యను పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఆర్క్ ట్రైనింగ్ అండ్ సోల్యూషన్ వారి సౌజన్యంతో పలు ప్రాఖ్యాత కంపెనీల ప్రతినిధులను కళాశాలకు ఆహ్వానించి వంద శాతం ఉపాధి అవకాశాల కల్పన కోసం యాజమాన్యం కృషి చేస్తున్నది.

ఉజ్వల భవిష్యత్‌కు మెరుగైన విద్య..

విద్యావ్యవస్థలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు ఆయా అంశాలపై వివరిస్తూ వారి మేధస్సుకు మరింత పదువును పెట్టి అన్ని రంగాల్లో ప్రతిభ చాటేందుకు పూర్తి స్థాయిల్లో అవగాహన కల్పిస్తున్నాం.విద్యార్థుల సర్వ తో ముఖాభివృద్ధికి అవసరమైన విద్యా మెలుకువలు నేర్పిస్తూ విద్యపై మక్కువ పెంచేం దుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ మానసిక ఒత్తిడిలేని విద్యతో పాటు ఉన్నత విద్యా వంతులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం.

- జాహ్నవి విద్యాసంస్థల చైర్మన్ ఎ.పరమేశ్వర్, వైస్ చైర్మన్ ఎ.లక్ష్మి

పద్మశాలీలు హక్కులను సాధించుకోవాలి

హిమాయత్‌నగర్, జూన్ 30: దేశంలోని పద్మశాలీలు సంఘటితమై హక్కులను సాధించుకోవాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, ఇంజినీర్స్ విభాగం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయ, సామాజిక, ఆర్థికంగా ఎదిగాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు మసున మోహన్‌నారాయణ, చంద్రమౌళి, వేణుమాధవ్, లోక్‌నాథం, మోహన్‌కుమార్, విజయప్రసాద్, కృష్ణ, సుధాకర్, వనం రవీందర్, శంకర్, ఎస్.మార్కెండేయ, యాదగిరి పాల్గొన్నారు.

నిమ్స్‌లో కోలుకున్న చెంచు మహిళ

ఖైరతాబాద్, జూన్ 30: నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మూలచింతలపల్లికి చెందిన చెంచు మహిళ కోలుకున్నారు. ఆదివారం వైద్యులు ఆమెను డిశ్చార్జి చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, దయాల జితేందర్ బాధితురాలిని పరామర్శించారు.

కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, జూన్ 30: కరెంట్‌షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ బాలరాజు వివరాల ప్రకారం.. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊటుపల్లి శృంగేరి మఠం కాలనీకి చెందిన అశోక్‌కుమార్(28) ఎయిర్‌పోర్టులో డ్యూటీకి వెళ్లున్నట్లు చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. మధ్యాహ్నం 1.15గంటలకు కరెంట్ షాక్‌తో మృతి చెందిన ట్టు ఖాజా ద్వారా సమాచారం తెలుసుకున్న మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పట్టణంలోని ఓ టైలర్‌షాపులో ఐరన్ ఫ్యానల్ బిగిస్తుండగా షాక్‌తో మృతి చెందాడు. ఖాజా జాగ్రత్తలు తీసుకోనందునే తన భర్త మృతి చెందిన్నట్లు ఆరోపించారు. కేసు దర్యాప్తులో ఉంది.

కార్యకర్తలకు అండగా ఉంటాం

జబ్బార్ ఖాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్, జూన్ 30: కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. రహ్మత్‌నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జబ్బార్‌ఖాన్ అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి సతీమణికి ఉద్యోగం, పిల్లలకు ఉచిత విద్య, వసతులు కల్పించి ఆదుకుంటామని భరోసా నిచ్చారు. జబ్బార్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు అన్ని విధాలుగా అండగా ఉంటానని అభయమిచ్చారు.

రైతు భరోసా పథకానికి ఎంపిక చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బుర్కుంట సతీశ్

శంషాబాద్ రూరల్, జూన్ 30: రైతు భరోసా పథకానికి అర్హులను ఎంపిక చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరక్టర్, మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీశ్ కోరారు. మల్కారం సహకార సంఘం ఆవరణలో రైతులతో సమావేశం ఆదివారం నిర్వహించారు. పథకానికి అర్హులైన వారి జాబితాను రూపొందించాలన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గీతారెడ్డి, ఏడీఈ లీనారెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి కవిత, సహకార సంఘం డైరక్టర్లు పాల్గొన్నారు.

నారాయణగూడలోని కేశవమెమోరిల్‌లో జరిగిన వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

దేశ అవసరాలను బట్టి చట్టాలను మార్చుకోవాలి

హిమాయత్‌నగర్, జూన్ 30: మార్పులకు అనుగుణంగా ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకోవాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఫోరం ఫర్ నేషనలిస్ట్ థింకర్స్ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగూడ కేశవమెమోరిల్ ఆడిటోరియంలో 'న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్' అంశంపై వర్క్‌వర్క్‌షాప్ జరిగింది. మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ అవసరాలను బట్టి చట్టాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు. దేశంలోని బాంబేను ముంబైగా, కలకత్తాను కోల్కతగా, మద్రాస్‌ను చెన్నైగా మార్చారని అన్నారు. అదే బీజేపీ ఆధ్వర్యంలో మార్పులు చేస్తే మాత్రం వ్యతిరేకించేవారని ఆరోపించారు. దేశంలో అందరిని పరిగణలోకి తీసుకుని చట్టాల్లో మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికీ బ్రిటీష్ చట్టాలనే అనుసరిస్తున్నామని, వారి చట్టాలను ఎందుకు కొనసాగించాలని ప్రశ్నించారు. ప్రధాని మోదీ దేశానికి మేలు జరిగేలా చట్టాల్లో మార్పులు తేచ్చేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. ఇండియా గేట్ వద్ద కొందరి బ్రిటిష్ వాళ్ల విగ్రహాలు ఉంటే వాటిని తొలగించి సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఆవిష్కరించామని వివరించారు. టెక్నాలజీ అవసరాలను వినియోగించడం, నేరాలను కట్టడి చేసేందుకు ఐసీపీ, సీఆర్‌పీసీ చట్టాలను సైతం మార్చి దేశ ప్రగతికి ప్రయోజనాలు కలిగే చట్టాలను కేంద్రం తీసుకువచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడక్ ఎంపీ రఘునందన్‌రావు, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి, ప్రతినిధులు హనుమంతరెడ్డి, రామారావు, సురేశ్, భరత్ గోగియా, సునీల్‌గౌడ్, బి.నర్సింహశర్మ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం.. భవిష్యత్తుకు పచ్చలహారం

మొక్కలు నాటిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మేయర్

బండ్లగూడ, జూన్ 30: హరితహారం కార్యక్రమం భవిష్యత్తు తరాలకు పచ్చల హారంగా నిలుస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పీఅండ్‌టీ కాలనీలో హరిత వన మహోత్సవం కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ హాజరై మేయర్ లతాప్రేమ్‌గౌడ్‌తో కలిసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పచ్చని హారంతో ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన హరితహారం భవిష్యత్ తరాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ తమ ఇండ్లలో మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రాజేంద్రర్‌రెడ్డి, కమిషనర్ శరత్‌చంద్ర, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నరు.

గురువులకు పూర్వవిద్యార్థుల సత్కారం


గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

ఖైరతాబాద్, జూన్ 30: ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ నిషూల్క్ ప్రభుత్వ పాఠశాలలో 1999 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు వై.కరుణాకర్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడం అభినందనీయమన్నారు. అనంతరం తమకు పాఠాలు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు సత్కరించారు.

అందరూ ఒకటై చెత్తను తొలగించారు

రోడ్డుపై చెత్త కనిపిస్తే మనకెందుకులే అని వెళ్లిపోయె వారు చాలామందే ఉంటారు. మన ఇంటి పక్కన ఉన్న వ్యర్థాలు పడి ఉన్నా పట్టించుకోని రోజులివి. అయితే బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే దారిలో వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లతో నిండి పోవడం చూసి స్థానికులు తొలగించారు.

- బండ్లగూడ

సైకాలజిస్ట్స్ కౌనిల్స్‌ను ఏర్పాటు చేయాలి

హిమాయత్‌నగర్, జూన్ 30: మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో సైకాలజిస్ట్స్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ కోరారు. హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో సంఘం నేతల సమావేశం ఆదివారం జరిగింది. ఆయన మాట్లాడుతూ సమాజంలో మానసిక రుగ్మతలను రూపుమాపేందుకు సైకాలజిస్టుల సేవలు అవసరమన్నారు. మానసిక ఒత్తిళ్లను జయించి ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగితే ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించొచ్చని తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, నాయకులు శ్రీకాంత్, బాల సుబ్రమణ్యం, వైదేహి, రాజు ఆచార్య, ఉమర్‌ఖాన్, కృష్ణ, సాహితి, శ్రీదేవి పాల్గొన్నారు.

నూతన పాలకవర్గానికి కురుమ సంఘం సన్మానం

నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ, పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ప్రతినిధులు

మణికొండ, జూన్ 30: మంచిరేవుల గ్రామ కురుమ సంఘం ఆధ్వర్యంలో నార్సింగి మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయబాబు, కౌన్సిలర్లకు ఆదివారం సన్మానించారు. మండల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి దొబ్బ భాస్కర్ నేతృత్వంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంచిరేవులకు చెందిన ఆమె ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాటుపడుతున్నారని భాస్కర్ కురుమ తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తివంచనలేకుండా పనిచేయాలని ఆకాంక్షిస్తున్నామని వెల్లడించారు. వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలను తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం ప్రతినిధులు దొబ్బ లక్ష్మణ్, శ్రీశైలం, యాదయ్య, శ్రీరాములు, బాలకృష్ణ, కృష్ణ, మంచిరేవుల గ్రామ కురుమ సంఘ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిరేవుల గ్రామ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు

ఖైరతాబాద్, జూన్ 30: జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌డ్ ఎంట్రన్స్ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఖైరతాబాద్ వాసవి సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన టాప్ ర్యాంకర్స్ కార్యక్రమంలో అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పీవీ రమణయ్య, ఉపాధ్యక్షులు టీఎల్‌వీ రావు, బాబురావు, ప్రధాన కార్యదర్శి బాలాజీ పాల్గొన్నారు.

చదువు చెప్పిన ఉపాధ్యాయుల జన్మ ధన్యం

తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ జూలూరు గౌరీశంకర్

శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జూలూరు గౌరీశంకర్

అత్తాపూర్, జూన్ 30: అట్టడుగు వర్గాల బిడ్డలకు పాఠాలు చెప్పి వాళ్లను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల జన్మ ధన్యమని తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. గిరిజన గురుకుల విద్యా సంస్థల ఓఎస్డీ శ్రీరామకవచం శ్రీనివాస్‌కుమార్ ఉద్యోగ విరమణ అభినందన సభ ఆదివారం అత్తాపూర్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా జూలూరు హాజరై మాట్లాడారు. నిబద్ధత కలిగిన గురువు శ్రీనివాస్‌కుమార్ అని అన్నారు. తాను ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చారని కొనియాడారు. తరగతి గదిలో దేశం రూపురేఖలు తీర్చిదిద్దే టీచర్లు విరమణ తర్వాత కూడా తమ అనుభవాలను జోడించి నూతన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొన్నారు. సుదీర్ఘ ఉపా ధ్యాయ జీవితంలో అనుభవాలన్నింటినీ రికార్డు చేస్తే భావితరాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఉపయుక్త గ్రంథాలుగా నిలుస్తాయని చెప్పా రు. సమాజ నిర్మాణానికి జ్ఞాన పునాదులు వేసేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. గురువులను గౌరవించుకోలేని సమాజం సంస్కార రాహిత్యంగా ఉంటుందని చెప్పారు. శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వర్లు చదివిన పద్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ జీపన్‌లాల్, డీఆర్డీఎల్ ప్రొఫెసర్లు వెంకటేశ్వర్‌రావు, నర్సయ్య, రత్నాకర్, గురుకులం ఉద్యోగులు మామిడి నారాయణ, రమేశ్, సీతా మనోహర్, రుషికేశ్, డాక్టర్ కె.రామదాస్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

ఉచిత హెల్త్ క్యాంప్‌లో వైద్యపరీక్షలు చేస్తున్న బృందం

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 30: ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు జాగ్రత్తలు అవసరమనని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. కాటేదాన్‌లోని రవి బ్రిలియంట్ స్కూల్‌లో బద్రి విశాల్ ఫనాలల పిత్తి ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే హాజరై క్యాంప్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేల ఖర్చుతో కూడుకున్న వైద్య పరీక్షలను ఉచితంగా చేయడం హర్షనీయమన్నారు. పేదలకు ఉచిత సేవ అందించే ఉద్దేశంతో ఇలాంటి క్యాంపు ఏర్పాటు చేసిన ట్రస్ట్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచిరేవులలో..

మణికొండ: ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. మంచిరేవులలోని వార్డు కార్యాలయంలో పంజాగుట్ట సాయిబాబా స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లంకల పద్మవీరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంఘటితంతో బీసీ రాజ్యాధికారం

బీసీల కులాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ తిరుమలి

ఖైరతాబాద్, జూన్ 30: బీసీలు సంఘటితంగా ఉంటే రాజ్యాధికారం సొంతమవుతుందని ఢిల్లీ వర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ తిరుమలి అన్నారు. బీసీ టైమ్స్, బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీల కులాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీసీల్లో మార్పు వచ్చినప్పుడే అధికారం వారి చేతిలోకి వస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లోనైనా బీసీలు పోటీలో నిలవాలని, గెలుపోటములతో సంబంధం లేకుండా సమాజాన్ని మార్చగలిగే శక్తులుగా ఎదగాలన్నారు. బీసీ సమాజ్ అధ్యక్షుడు సంగెం సూర్యారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా బీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా వినోద్

సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వినోద్‌కుమార్

మణికొండ, జూన్ 30: ముదిరాజ్‌ల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని మంచిరేవుల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు సంఘం వినోద్‌కుమార్ అన్నారు. మంచిరేవుల గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. కులస్తుల సమక్షంలో ఆదివారం ఎన్నిక జరిగినట్లు ముదిరాజ్ సంఘం పెద్దలు వెల్లడించారు. ఉపాధ్యక్షుడిగా తమ్మలి నర్సింహ్మముదిరాజ్, మేడి శ్రీరాములుముదిరాజ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ముదిరాజ్‌ల సమైక్యత కోసం తనవంతుగా శక్తివంచన లేకుండా పని చేస్తానని తనపైసంపూర్ణ విశ్వాసం ఉంచి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు.

దేశం అగ్రగామిగా నిలుస్తుంది

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 30: ప్రధాని సారథ్యంలో ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన వారికి అందేలా చూడాలని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ మన్‌కీబాత్ 111వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు.

PUBLIC NOTICE

The general public is hereby informed that my client Sandeep Dongre, S/o. Late Sri Suryakant Dongre, R/o. C/o. Dr. B.Sanjay, Flat 708, Block 3, My Home Avatar, ORR Service Road, Narsingi RR District, has lost his Original Linked Document being Registered Sale Deed vide Document No. 8054 of 2007, Dated 11-06-2007, Registered at SRO, Rangareddy for his Flat No. 104, Prithvi Block, My Home Navadweepa (MHN) Hyderabad, Telangana-500 081 during transit at Narsingi on 27th June, 2024. If anyone found the same, it may be handed over to the above-mentioned address.
Hence the public notice.
Sd/- (S.RAMA MOHAN RAO)
Advocate
H.No. 5-12-18/4, Lalitha Shobha Nilayam, Mangapuram Colony, H.B.Colony, Moula-Ali, Hyderabad-500 040,
Mobile: 9848275263.
Date: 30-06-2024,
Place: Hyderabad.